

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శుక్రవారం 26 డిసెంబర్ 2025 - పేజీలు 8


# సాహసం.. సౌమ్యం.. అటల్ జీ స్వభావం






గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ : మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజపేయ్ జన్మ దినాన్ని 'సుపరిపాలన దినోత్సవం' గా ప్రకటించి, అమరావతిలో వాజ్ పేయ్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర వ్యవసాయ శాఖ, రూరల్ డెవలప్మెంట్ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్ అమరావతిలోని వాజ్ పేయి స్మృతి వనంలో గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పేదవాడికి అభివృద్ధిని పరిచయం చేసి,పాతికేళ్ల భవిష్యత్తును ముందే రచించిన,రథసారథిమన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి,'జనం మెచ్చిన మామ'కేంద్ర మంత్రి మా శివరాజ్ సింగ్ చౌహన్ కి హృదయపూర్వక నమస్కారాలు. మాటలతో హృదయాలను తాకిన మహానేత, జాతీయ స్ఫూర్తిని జ్వలింపజేసి - దేశానికి దిశా నిర్దేశం చేసిన తత్వవేత్త, భారతరత్న మన అటల్

2 లో

# నరసరావుపేటలో అట్టహాసంగా ప్రారంభమైన అఖిల భారత ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన



- ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు, సత్తెనపల్లి శాసనసభ్యులు
- కన్నా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా ప్రారంభం

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట సత్తెనపల్లి రోడ్ నందు గల డాక్టర్ కోడెల శివ ప్రసాద్ రావు స్టేడియంలో అఖిల భారత ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన పోటీలను గురువారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యా యి. ఈ కార్యక్రమంలో నరసరావు పేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

2 లో



# ఏపీ ఎస్ఆర్ఎంలో వేడుకగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- కోలాహలంగా మారిన విశ్వవిద్యాలయ ప్రాంగణం

**మంగళగిరి, మేజర్ న్యూస్:** ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో గురువారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. సుమారు 300 మందికి పైగా పూర్వ విద్యార్థులు సమావేశానికి హాజరు కావడంతో వర్సిటీ ప్రాంగణం కోలాహలంగా మారింది. ఉత్సాహభరిత వాతావరణంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య సీహెచ్ సతీష్ కుమార్ సమ్మేళనాన్ని ప్రారంభించారు. జాతి ప్రయోజనాలను కాంక్షిస్తూ దేశ, రాష్ట్ర పురోభివృద్ధికి

2 లో

# కొనసాగుతున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి బోగి ఎస్టేట్ లోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం లో మంగళగిరి ప్రీమియర్ లీగ్ సీజన్-4 ఐదవ రోజు నాలుగు జట్టుల మధ్య రెండు మ్యాచ్ లను నిర్వహించారు,మంత్రి, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గత నాలుగు సంవత్సరాలుగా ప్రతి ఏటా మంగళగిరి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ,ఎంపీఎల్ -4 లో నేడు లెజెండ్స్ లెవెన్, సంజయ్ సీసీ జట్టుల మధ్య నిర్వహించిన మ్యాచ్ లో సంజయ్ సీసీ జట్టు విజయం సాధించగా, క్లాసిక్ లెవెన్, వైడ్ బాల్ వారియర్స్ మధ్య జరిగిన మ్యాచ్ లో వైడ్ బాల్ వారియర్స్ టీమ్ విజయం సాధించింది,ప్రతి మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచిన క్రీడాకారుడుకి మాన్ అఫ్ ది మ్యాచ్ ట్రోఫీ,మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో 3 వేల రూపాయల నగదు బహుమతి అందజేశారు.ఈవెంట్ స్పాన్సర్లుగా సాయి పావని కన్ స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, బిజ్ 51, సోనోవిజన్, హోటల్ డి దేవ్, తాడేపల్లి మెడ్ స్టార్ హాస్పటల్స్, సిగ్నేచర్ డైన్, హైపర్ ప్యాక్ ప్రైవేట్ లిమిటెడ్, కోకోకోలా, వీ వైబ్ ఈవెంట్స్ వ్యవహరించనున్నాయి. ప్రతి మ్యాచ్‌ను గోపీ టీవీ యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం అందించడం జరుగుతుంది ప్రీమియర్ లీగ్ సీజన్-4 పోటీలలో ప్రథమ బహుమతి కింద రూ.3 లక్షలు మంగళాద్రి డెవెలపర్స్, ద్వితీయ బహుమతి కింద రూ 2 లక్షలు మంచికలపూడి వైష్ణవి, తృతీయ బహుమతి కింద రూ.లక్ష నగదును వెలగపూడి కిషోర్ సహకారంతో అందించనున్నారు. అలాగే ప్రతి మ్యాచ్‌కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రూ.3 వేలు జవ్వాది కిరణ్ చందు, ప్రతి మ్యాచ్ టాస్ విన్నర్‌కు సిల్వర్ కాయిన్, అలాగే ఫైనల్ మ్యాచ్ టాస్ విన్నర్‌కు గోల్డ్ కాయిన్ రేవతి జ్యూయలరీ, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కింద

2 లో

# సాహసం.. సౌమ్యం.. అటల్ జీ స్వభావం



మొదటి పేజీ తరువాయి

బిహారీ వాజ్ పేయిని స్మరించుకునే అవకాశం గర్వంగానూ, గౌరవంగానూ, అమరావతికి శుభసూచకం గానూ భావిస్తున్నాను.

### సాహసం - సౌమ్యం - అటల్ జీ స్వభావం

ఎమర్జెన్సీ సమయంలో, నాడు ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడినప్పుడు, 19 నెలలు జైలులో గడిపినా తలవంచని ధీరుడు. ప్రపంచ ఒత్తిళ్లను లెక్కచేయకుండా పోక్రాన్ - 2 ద్వారా భారత భద్రతకు శాశ్వత కవచం అందించిన ప్రధాని. కార్గిల్ యుద్ధ సమయంలో - దేశ గౌరవాన్ని నిలబెట్టి, శత్రువును సరిహద్దులు దాటకుండా వెనక్కి నెట్టిన నిర్ణయాత్మక న్యాయకత్వం. భారత్ - పాకిస్తాన్ సంబంధాలపై పార్లమెంటులో ఆయన చెప్పిన ఈ ఒక్క వాక్యం ఆయన దౌత్య దృక్పథానికి నిదర్శనం - "స్నేహితులను మార్చుకోవచ్చు కానీ, పరుగు దేశాలను మార్చుకోలేం."గేమ్ ను గెలవటమే కాదు - వారి హృదయాలను గెలుచుకోవాలి.

### స్పష్టమైన దృక్పథం మరియు దృఢవిశ్వాసం

ఆయన నిజమైన అజాతశత్రువు - వ్యక్తిగత శత్రువులే లేని నాయకుడు. పాకిస్థాన్ కు బస్సులో వెళ్లిన తొలి ప్రధాని. అధికారం ఉన్నా అహంకారం లేని వ్యక్తి. 23 పార్టీల సంకీర్ణాన్ని - సంయమనం, సహనం, సమన్వయంతో నడిపిన దూరదృష్టి.అధికారమే లక్ష్యం కాదని దేశం/ ప్రజాస్వామ్యమే శాశ్వతమని,పార్లమెంట్ వేదికగా ధైర్యంగా ప్రకటించిన నేత అటల్ జీ. ప్రభుత్వాలు వస్తాయి,పోతాయి.పార్టీలు ఏర్పడతాయి, కూలిపోతాయి.కానీ ఈ దేశం నిలబడాలి. ఈ దేశపు ప్రజాస్వామ్యం శాశ్వతంగా వెలుగొందాలి. విపక్షాలను ప్రత్యర్థులుగా తప్ప శత్రువులుగా భావించలేదు. ఆయన మాటల్లో దేశభక్తి ఉంటుంది తప్ప ద్వేషం ఉండదు.

### నాయకత్వం - పాలనపై దృష్టి

దేశాన్ని ఒక దారంలో కట్టిన - గోల్డెన్ క్వాదరిలేటరల్ ప్రాజెక్ట్. గ్రామీణ భారతానికి - అవకాశాల దారి చూపిన ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన.రేపటి భారత్ డిజిటల్ గా ఉంటుందని ముందే గుర్తించి కొత్త టెలికాం విధానానికి బాటలు వేసిన దర్శనికుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. పీపీపీ విధానాన్ని అమలులోకి తీసుకువచ్చి ప్రభుత్వ బాధ్యతలకు ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యాన్ని జత చేర్చిన నాయకుడు చంద్రబాబు.పరస్పర గౌరవం: అటల్ జీ చంద్రబాబు నాయుడి పరిపాలనా సామర్థ్యాన్ని ప్రశంసించగా, చంద్రబాబు అటల్ జీని మార్గదర్శిగా గౌరవించారు.సహకార ఫెదరలిజం ఉదాహరణ: కేంద్రంరాష్ట్రం మధ్య సంభాషణ, సహకారం ఎలా ఉండాలో చూపిన బంధం. అబ్దుల్ కలాం భారతదేశ 11వ రాష్ట్రపతిగా ఎంపిక చేయడంలోనూ ముఖ్యమంత్రిగా చంద్రబాబు పాత్ర రీజన్ ఎంతో కీలకం. 'సర్వ శిక్ష అభియాన్' తో గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక విద్య బలోపేతం. తాత్కాలిక లాభాల కోసం కాదు శాశ్వతం మార్పుల కోసం పాలించిన సంస్కర్త. 4. వాజ్ పేయి మన దేశపు శాశ్వత వారసత్వం : మన యువత ఈ విగ్రహాన్ని చూసినప్పుడు గుర్తుంచుకోవాలి: అధికారం ఉన్నా, లేకున్నా,అధికార అంతిమ లక్ష్యం మాత్రం ప్రజాసేవ మాత్రమే. శక్తి ఉన్నప్పటికీ శాంతిని కోరడమే నిజమైన పరాక్రమం. మాటల్లో మాధుర్యం, హృదయంలో దేశభక్తి ఉంటే అందరి మనసులు గెలవచ్చు.సిద్ధాంతాల్లో, విధానాల్లో స్థిరత్వం - దృఢత్వం. విపక్షంలో ఉన్న దేశ హితాన్ని ముందుంచిన నిజమైన దేశభక్తుడు. అలాంటి వ్యక్తి జయంతిని ఇలా 'సుపరిపాలన దినోత్సవం'గాలి జరుపుకోవడం ఆయనకు తగిన ఘన నివాళి అని పెమ్మసాని తెలియజేశారు.ఈ ఆవిష్కరణలో కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ, సినిమాటోగ్రఫీ, గుంటూరు జిల్లా ఇంచార్జి మంత్రి కందుల దుర్గేష్, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ శాఖ మంత్రి పి. నారాయణ, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, బిజెపి రాష్ట్ర మీడియా కో - ఆర్డినేటర్ పాతూరి నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.



# ఏపీ ఎస్ఆర్ఎంలో వేడుకగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మొదటి పేజీ తరువాయి

దోహదపడాలని వైస్ ఛాన్సలర్ డాక్టర్ సతీష్ విద్యార్థులకు సూచించారు. జ్ఞాపకాల దొంతరలను నెమరు వేసుకుని ఉజ్వల భవిష్యత్తుకు శ్రీకారం చుట్టే కార్యక్రమంగా సమ్మేళనాన్ని అభివర్ణించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. కళలు, క్రీడలు, సాంస్కృతిక ప్రదర్శనల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఆవార్డులు. బహుమతులను అందజేశారు. నూతన అంకుర సంస్థలను స్థాపించి పారిశ్రామిక రంగలో కృషి చేస్తున్న పేయలి ఇంద్ర కిరణ్ కుమార్, కొమ్మినేని గీతికలకు ప్రథమ, ద్వితీయ బహుమతులు లభించాయి. రవితేజరెడ్డి. వి ప్రణవిలకు అంకుర సంస్థల పురస్కారాలు లభించాయి. ఉత్తమ ఫ్యాకల్టీలుగా ఎంపికైన డాక్టర్ గంగిరెడ్డి, డాక్టర్ బనిచందన్స్, డాక్టర్ మణికందన్, డాక్టర్ ప్రధాని బసులకు ఆవార్డులను ప్రకటించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్, డీన్ డాక్టర్ విష్ణుపథ్, స్టూడెంట్స్ అఫైర్స్ డైరెక్టర్ మేజర్ గురు ప్రీత్ సింగ్ నారంగ్, పూర్వవిద్యార్థుల సంఘం ప్రెసిడెంట్ ఇంద్రకరణ్ పాల్గొన్నారు..

# నరసరావుపేటలో అట్టహాసంగా ప్రారంభమైన అఖిల భారత ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన





మొదటి పేజీ తరువాయి

అరవింద్ బాబు మాజీ మంత్రివర్యులు మరియు సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా జెండా ఊపి ఎడ్ల పోటీలను ప్రారంభించారు. తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి తరలివచ్చిన మేలురకపు ఒంగోలు గిత్తల విన్యాసాలు ప్రేక్షకులను కట్టిపడేస్తు న్నాయి. మన జాతి సంపదను, సంస్కృతిని కాపాడుకోవడంలో ఇలాంటి పోటీలు ఎంతో కీలకమని, ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి పోటీలను వీక్షించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్న నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మరియు కమిటీ మెంబెర్స్ రొంపిచర్ల నర్సరావుపేట మండలం టౌన్ నాయకులు మరియు నరసరావుపేట శాసనసభ్యుల తనయుడు చదలవాడ ఆదిత్య బాబు బల ప్రదర్శన పోటీలను తిలకించారు. రైతులకి బహుమతులు ప్రధానం చేయడం జరిగిందని అన్నారు. ఈ పాల పళ్ళు 25 జతలు పాల్గొన్నాయి. తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కుటమి అంటేనే పశు సంపదను పోషించటం దశ దశలో మన తెలుగువారి యొక్క సాంస్కృతి సంప్రదాయాలని దేశవ్యాప్తంగా తెలియపరచడం నరసరావుపేట అభివృద్ధి తో పాటు రైతుకు సేవ చేసుకునే భాగ్యంగా రైతులు సంతోషంగా ఆనందంగా ఉండాలని ఈ బృహత్రా కార్యక్రమాన్ని ఐదు రోజుల నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలియజేశారు. మాజీ మంత్రి సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కూటమి ఏర్పడిన తర్వాత 18 నెలలు గడిచిన తర్వాత అభివృద్ధితోపాటు అఖిలభారత ఎద్దుల పందాలు బల ప్రదర్శన నిర్వహించడం డాక్టర్ అరవింద్ బాబు కి సాధ్యమని తెలియజేశారు. ఇది ఒక మంచి కార్యక్రమాన్ని మనలో భాగమైనటువంటి పశుసంపదను పెంచి పోషించుకోవడం కోసం ఈ కార్యక్రమాలు నిర్వహించటం అలాగే ఇక్కడున్నటు వంటి రైతు వారి స్టాల్స్ రైతులకు ఉపయోగపడే టటు వంటి విత్తనాలు పురుగుమందులు పంటకు సంబంధించినటువంటి వివిధ రకాల స్టాల్స్ ఏర్పాటు చేసిన అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వెటర్నరీ డిపార్ట్మెంట్కు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, వేములపల్లి నర్సయ్య, సుబ్బరాయుడు గుప్తా, బిజెపి నాయకులు, జనసేన నాయకులు, నరసరావుపేట ప్రజానీకం ఈ కార్యక్రమాన్ని తిలకిం చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి నాయకులు మరియు వేలాదిమంది రైతు వారి క్రీడాభిమానులు పాల్గొన్నారు



# కొనసాగుతున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్

మొదటి పేజీ తరువాయి

ఎలక్ట్రానిక్ బైక్ వల్లభనేని భార్గవ్, బ్యాట్స్ మెన్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలుతో పాటు ఎలక్ట్రికల్ బై సైకిల్ కాసరనేని జస్వంత్, బౌలర్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలుతో పాటు బై సైకిల్ గుత్తా కిషోర్, ఫీల్డర్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలతో పాటు బైసైకిల్ తాడిబోయిన మహేష్, వికెట్ కీఫర్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 వేలుతో పాటు బై సైకిల్ షేక్ ఇంతియాజ్‌లు అందించనున్నారు. మ్యాచ్‌లో పాల్గొన్న క్రీడాకారులకు టీ షర్ట్స్, ట్రాక్స్ అందజేస్తున్నారు.

# రెంటచింతల మండలంలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు



**రెంటచింతల మేజర్ న్యూస్:** రెంటచింతల మండలంలో క్రిస్టమస్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని చర్చిలు విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించబడగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రార్థనలు నిర్వహించారు.క్రైస్తవ సోదర సోదరీమణులు యేసు క్రీస్తు జన్మదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకుంటూ ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చర్చిలలో కీర్తనలు, బైబిల్ పఠనం నిర్వహించడంతో పాటు శాంతి, సౌభ్రాతృత్వ సందేశాలను అందించారు.వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులు, యువత ఉత్సాహంగా పాల్గొనడంతో మండలంలో పండుగ వాతావరణం నెలకొంది. క్రిస్టమస్ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య విజయవంతంగా ముగిశాయి.

## భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు




**తాడికొండ మేజర్ న్యూస్.** మండలంలోని అన్ని గ్రామాలలో భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి నుంటే గ్రామాలలోని చర్చిలు వద్ద కోలాహలం గా చర్చిలకు విద్యుత్ వెలుగులతో అలంకరణ చేశారు. గురువారం ఉదయం నుంచి చర్చిలలో ఏసుక్రీస్తు పుట్టుక వివరాలను ఏసుక్రీస్తు బోధనలూ పాస్టర్స్ భక్తులకు ఉపదేశం చేశారు. ప్రతి గ్రామంలోనూ రంగురంగుల స్టార్ గుర్తులను విద్యుత్ వెలుగులలో వీధులలో ప్రదర్శించారు. కులమతాలకతీతంగా క్రిస్టమస్ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఏసుక్రీస్తు ను ఆరాధించారు. ప్రార్థన గీతాలతో పలువురు చిన్నారులు అలరించారు.

## హిత సంవత్సరం ప్రకటించడానికి యేసు జన్మించాడు



**పాతగుంటూరు మేజర్ న్యూస్:** హిత సంవత్సర ప్రకటించడానికి యేసు జన్మించాడని జీఎస్టీ అధికారి బండారు దేవరాజు అన్నారు. స్థానికంగా ఏర్పాటు చేసిన క్రిస్మస్ కార్యక్రమంలో మాట్లాడుతూ హిత సంవత్సరం (జూబిలీ) ఆవశ్యకతను ప్రపంచవ్యాప్తంగా ఉన్న మానవులందరూ గుర్తు చేసుకోవాలని, అనుసరించాలని యేసు ఆకాంక్షించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా సరికొత్త సామాజిక పరివర్తన మానవుల మధ్య సృష్టించవచ్చని యేసు జన్మదినం మనకు గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. యేసు జన్మదినం రోజైనా ఆదర్శప్రాయంగా చేసుకోవాలని వివరించారు. యేసు చెప్పిన బోధనలను అనుసరిస్తూ ప్రతి ఒక్కరు ఆయన వాక్య మార్గంలో నడవాలని కోరారు. కార్యక్రమంలో బండారు దేవరాజు తో పాటు మంచాల జోసెఫ్, డాక్టర్ ప్రసాదరావు, లక్ష్మీనారాయణ, ముత్తయ్య, అభిమానులు, మిత్రులు,శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ లావును కలిసిన జనసేన నాయకులు



**మాచర్ల, మేజర్ న్యూస్ :** మాచర్ల నియోజకవర్గంలోని అభివృద్ధి కార్యక్రమాలకు మరింత ముందుకు తీసుకెళ్లే ఉద్దేశంతో మాచర్లకు విచ్చేసిన నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలను మాచర్ల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో కొనసాగుతున్న ప్రతిపాదిత అభివృద్ధి పనులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎంపీ లావుతో విస్తృతంగా చర్చించారు. మాచర్ల నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్నందుకు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలకు జనసేన నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా, స్థానిక ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అభివృద్ధి మంత్రంతో మాచర్ల నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని వారు ప్రశంసించారు. ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో మాచర్ల నియోజకవర్గ జనసేన నాయకులు షేక్ మదీన్, దాసరి వినోద్, కెమెర లాల్ కృష్ణ, షేక్ ఫారుక్, మూరబోయిన శ్రీహరి, గొబ్బూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే ధూళిపాళ్ల కార్యక్రమల వివరాలు



**పొన్నూరు,మేజర్ న్యూస్ :** పొన్నూరు పట్టణం లోని శ్రీ ఆలపాటి సుబ్బరాయుడు ధర్మ సత్రం నందు జరుగు శ్రీ ఆలపాటి సుబ్బారాయుడు ధర్మ సత్రం వ్యవస్థాపక దినోత్సవం సందర్భముగా ఉదయం 10 గంటలకు దివ్యాంగులకు మూడు చక్రాల సైకిళ్ళు (4) బీదలకు అన్న సంతర్పణ దుప్పట్లు పంపిణీ కార్యక్రమం లో పొన్నూరు శాసనసభ్యులు సంఘ డైరీ చైర్మన్ ధూళిపాల నరేంద్ర కుమార్ పాల్గొంటారు.

# భక్తిశ్రద్ధలతో క్రిస్టమస్ వేడుకలు





### విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించిన దేవాలయాలు ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న పలువురు భక్తులు

**తెనాలి, మేజర్ న్యూస్ :** ప్రపంచ క్రైస్తవులంతా క్రీస్తు జన్మ వృత్తాంతాన్ని స్మరించుకుంటూ జరుపుకొనే క్రిస్టమస్ వేడుకలు పట్టణంలో పలు ఆలయాల్లో క్రైస్తవ సోదరులు అభిమానులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పట్టణంలోని టౌన్ చర్చి సాల్వేషన్ ఆర్మీ చర్చ్ ఐతానగర్లోని బాప్టిస్ట్ చర్చి, చెంచుపేటలోని బైబిల్ మిషన్ చర్చ్, రోమన్ క్యాథలిక్ చర్చి వంటి పలు ఆలయాల్లో బుధవారం అర్ధరాత్రి నుండి క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చెంచుపేట ఆర్సీఎం చర్చిలో టౌన్ చర్చిలో బుధవారం అర్ధరాత్రి జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో పలువురు భక్తులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. క్రిస్టమస్ పర్వదినాన్ని దేవాలయాలకు వేసిన వివిధ రకాల రంగులు చూపరులను ఆకట్టుకున్నాయి. విద్యుత్తు దీపాలతో దేవాలయాలు దేదీప్యమానంగా అలంకరించారు. దేవాలయాల ముందు క్రీస్తు జన్మ వృత్తాంతాన్ని తెలియజేసే పశువుల పాక, అందులో గొర్రెల కాపరుల రాక, జ్ఞానుల ప్రయాణం, హేరోదు రాజు సంస్థానం వంటి అలంకరణలు అందర్నీ ఆకర్షించాయి. పండుగను పురస్కరించుకొని క్వయర్ టీమ్ వారు ఆలపించిన భక్తి గీతాలు అందరిని భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి. క్రిస్టమస్ పండుగను పురస్కరించుకొని పట్టణంలోనీ లూథరన్ దేవాలయము (టౌన్ చర్చి)లో గురువారం ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. రెవరెండ్ డి యేసు రత్నం, రెవరెండ్ సాల్మన్ రాజు పాల్గొని క్రిస్టమస్ సందేశాన్ని అందించారు. అనంతరం ఆలయ అభివృద్ధికి సహకరించిన దాతలను ఘనంగా సత్కరించారు. సంఘ కాపరులు విశ్వాసులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో రెవరెండ్ వివి ప్రకాష్ బాబు, రెవరెండ్ డేవిడ్ ఇమ్మానియేల్, గురుందపల్లి వేమయ్య ,శామ్యూల్ బైరస్, కొమెర్ల అంబేద్కర్, విద్యాసాగర్ చల్లపల్లి ఫ్రాన్సిస్ జేవియర్ తదితరులు పాల్గొన్నారు. చెంచుపేట లోని బైబిల్ మిషన్ కల్వరి మహిమాలయంలో జరిగిన క్రిస్టమస్ వేడుకలలో రెవరెండ్ కుమార్ ప్రత్యేక వాక్య సందేశాన్ని అందించారు, క్రీస్తు పుట్టుకను గురించి చిన్నారులు చేసిన నృత్యాలు కళారూపకాలు అందర్నీ అలరించాయి. ఎస్ ఎస్ యూత్ ఆధ్వర్యంలో యువత క్రిస్టమస్ క్యారల్స్ చేశారు. కార్యక్రమంలో రెవరెండ్ మధిర రాజు , పాస్టర్ ప్రసాద్, పాస్టర్ అబ్రహం, పాస్టర్ ప్రేమ్ కిరణ్, పాస్టర్ జాన్ తదితరులు పాల్గొని క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఐతానగర్ లోని సాల్వేషన్ ఆర్మీ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు పాస్టర్ క్రీస్తు దాసు అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి ప్రత్యేక సందేశాన్ని అందించారు. అంతరం కొవ్వొత్తులు వెలిగించి క్రిస్మస్ కేకు కట్ చేశారు. కార్యక్రమంలో గృహ సమితి స్త్రీలు, సంఘ సభ్యులు సంఘ పెద్దలు ఆశీర్వాదం, జి రవికుమార్, పిల్లి కనకరత్నం, కె నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు. లింగారావు సెంటర్లోని బాప్టిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సంఘ పెద్దలు పాల్గొని విశ్వాసులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. రూరల్ మండలం నందివెలుగు జాషువా నగర్ ఇమ్మానియేల్ ప్రార్ధనా మందిరంలో పాస్టర్ భాను ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్టమస్ వేడుకలలో మాజీ శాసనసభ్యులు శివకుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి క్రిస్మస్ కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ శాంతి, సమాధానం, కరుణ క్రీస్తు చూపిన మార్గాలని ,వాటిని అందరూ అనుసరించాలని ఆయన కోరారు. అనంతరం పేదలకు నూతన వస్త్రాలను శివకుమార్ చేతుల మీదుగాపంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాజ్పేయి విగ్రహావిష్కరణకు భారీగా తరలి వెళ్లిన నేతలు



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** అమరావతిలో అటల్ బిహారీ వాజ్‌పేయి కాంస్య విగ్రహావిష్కరణకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గము నుండి ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి నేతలు, ప్రజలు, భారీగా తరలి వెళ్లారు. భారత మాజీ ప్రధాని, అజాత శత్రువుగా దేశ రాజకీయాల్లో చిరస్థాయిగా నిలిచిన అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా అమరావతిలో ఏర్పాటు చేస్తున్న ఆయన కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గుంటూరు లాడ్జి సెంటర్ నుండి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున తరలివెళ్లారు. తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి, జనసేన జిల్లా అధ్యక్షులు శ్రీ గాదె వెంకటేశ్వరరావులు ఎన్డీయే కూటమి నేతలతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అమరావతికి బయలుదేరిన బస్సులు, ద్విచక్ర వాహనాలు, ఆటోలకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ,అమరావతిలో ఈ రోజు ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతం కాబోతోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, బీజేపీ కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చేతుల మీదుగా అటల్ బిహారీ వాజ్‌పేయి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన్నట్లు తెలిపారు. రాజధాని అమరావతిలో అటువంటి మహానేత విగ్రహాన్ని ఏర్పాటు చేయడం రాష్ట్రానికి, అమరావతి భవిష్యత్తుకు గర్వకారణమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతిని ఘనంగా జరుపుకుంటున్న ఈ శుభ తరుణంలో, అలాంటి మహానేతకు నివాళులు అర్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించబడుతోందన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి కేవలం ఒక వ్యక్తి కాదని, దేశానికి “గుడ్ గవర్నెన్స్” అనే భావనను అందించిన గొప్ప దార్శనిక నాయకుడని పేర్కొన్నారు. గోల్డెన్ క్వాడ్రిలేటరల్ ప్రాజెక్టు, గ్రామీణాభివృద్ధి పథకాలు, విద్యా రంగానికి ఆయన అందించిన ప్రోత్సాహం, దేశ భద్రతకు సంబంధించిన కీలక నిర్ణయాలు కార్గిల్ యుద్ధం, పోఖ్రాన్ అణు పరీక్షలు వంటి చారిత్రాత్మక ఘట్టాలు వాజ్‌పేయి పాలనలోనే సాధ్యమయ్యాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి గుర్తు చేశారు. దేశ గౌరవాన్ని అంతర్జాతీయ స్థాయిలో పెంచిన నాయకుడిగా, అదే సమయంలో సౌభ్రాతృత్వం, పొరుగుదేశాలతో సత్సంబంధాలను కాపాడిన నాయకుడిగా ఆయన చిరస్థాయిగా నిలిచారని అన్నారు. అటల్ అనే పేరు అర్థమే అచంచలమైనది, విభజించలేనిదని, ప్రధానిగా మాత్రమే కాకుండా సామాజిక సంస్కర్తగా, రచయితగా, భారతరత్నగా భారతదేశానికి ఆయన అందించిన సేవలు ఎప్పటికీ మరచిపోలేనివని తెలిపారు. ఈ గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నేతలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

## క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని సంతోషం

**పాత గుంటూరు,మేజర్ న్యూస్:** గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లోని 23 వ డివిజన్ రఘురాం నగర్ లో తెలుగుదేశం పార్టీ అంగన్వాడి సాధికార సంస్థ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి లాం నవమి ఆధ్వర్యంలో 27వ క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరిగాయి . క్రిస్మస్ పండుగ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు . ఈ సందర్భంగా లాం నవమి మాట్లాడుతూ గత 27 సంవత్సరాలుగా కులమతాలకతీతంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్నామని సంతోషంగా ఉందని అన్నారు డివిజన్ లోని ప్రతి ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# పిడుగురాళ్ల లో వాడవాడల ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పట్టణంలోని బ్రహ్మానందరెడ్డి కాలనీలో గల బైబిల్ మిషన్ చర్చి నందు పాస్టర్ బి.దేవదాస్ ఆధ్వర్యంలో క్రీస్తు పుట్టిన రోజు పండుగ క్రిస్మస్ పర్వదినాన్ని సంఘ పెద్దలతో చర్చి క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది అనంతరం కేక్ కట్ చేసి క్రీస్తు పుట్టుక గురించి వివరించి ఘనంగా నిర్వహించారు. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు.క్రీస్తు పుట్టుకకు గుర్తు గా అన్ని చర్చిలలో తెల్లవారుజామున ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ సందర్భంగా క్రీస్తు పుట్టుక కు సంబంధించిన పాటలు పాడి ఆయన ను స్తుతించారు.అధేవిదంగా అన్ని చర్చిలలో దైవజనులు క్రిస్మస్ సందేశాన్ని అందించారు.అనంతరం మధ్యాహ్నం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి క్రీస్తు పుట్టుక ఘనంగా లోకానికి చాటారు.ఈ సందర్భంగా పలు చర్చిలలో క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు.క్రిస్మస్ సందర్భంగా చర్చిలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. చర్చిలలో ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ క్రైస్తవ సోదరులు సంతోషం గా పండుగ జరుపుకున్నారు. క్రైస్తవులకు పెద్ద పండుగ కావటం వలన ప్రతి కుటుంబం ఉన్నదాంట్లో సంతోషంగా గడుపుతారు.దాచేపల్లి పట్టణంలోని ఆంధ్ర లూథరన్ చర్చి, తెలుగు బాప్టిస్ట్ చర్చి లలో క్రిస్మస్ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహన దొంగలు అరెస్, నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం

**యడ్లపాడు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన యడ్లపాడు లో ఇటీవల ఇంటి ముందు పార్క్ చేసిన రాయల్ ఎన్‌ఫీల్డ్ (బుల్లెట్) ద్విచక్ర వాహనం కనిపించకుండా పోయిన విషయమై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నేపద్యంలో చిలకలూరిపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బానాయుడు ఆదేశాల మేరకు, యడ్లపాడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ టి.శివరామకృష్ణ వారి సిబ్బంది సహకారంతో దర్యాప్తు కొనసాగిస్తూ, పరిసర ప్రాంతాల్లో అనుమానితులుగా ఉన్న చిలకలూరిపేట కు చెందిన పోలిశెట్టి మహేష్ బాబు, చిలక విగ్నేష్ ఏ సన్నీ, పల్లపు ఆంజనేయులు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా వారి వద్ద నుండి మొత్తం నాలుగు (04) ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది. అందులోరెండు రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ మోటార్ సైకిళ్లు, రెండు స్కూటీలు ఉన్నాయి. ద్విచక్ర వాహనాల అంచనా మొత్తం విలువ : సుమారు రూ. 3,70,000 ఉంటుందని, రికవర్ చేసిన ద్విచక్ర వాహనాలను చట్టపరమైన విధానాల ప్రకారం స్వాధీనం చేసుకుని, ముద్దాయిలను అరెస్టు చేసి గౌరవ న్యాయస్థానం ముందు హాజరు పరచడం జరిగినది అని తెలిపారు. ఈ కేసులో సమర్ధవంతంగా దర్యాప్తు నిర్వహించిన యడ్లపాడు పోలీస్ అధికారులను ఉన్నత అధికారులు అభినందించారు.



# క్రిస్మస్ కార్యక్రమాల్లో పాల్గొనీ, శుభాకాంక్షలు తెలిపి, స్వీట్స్ తినిపిస్తున్న అంబటి మురళి కృష్ణ





**పొన్నూరు మేజర్ న్యూస్ :** క్రిస్మస్ సందర్భంగా చేబ్రోలు లోని వడ్లమూడి,గరువు పాలెం లోనీ పానియేల్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పొన్నూరు నియోజకవర్గ వైయస్ఆర్సీపీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలకు కేక్ కట్ చేసి స్వీట్స్ తినిపించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పవిత్రక్రిస్మస్ పర్వదినం మీ కుటుంబాల్లో ఆనందాన్ని, శాంతిని, ప్రేమ ను, ఆ కరుణామయుని ఆశీస్సులతో ఎనలేని సుఖసం తోషాల్ని అందించాలని కోరుకుంటున్నాను అన్నారు. ఏసుక్రీస్తు బోధించిన ప్రేమ, క్షమ, సేవామార్గాలు ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలి అన్నారు.ప్రతి ఒక్క మానవుడు కూడా ప్రేమ, కరుణ, సామరస్య విలువలను కలిగి ఉండాలని తద్వారా ఆ ఏసుక్రీస్తు ఆశీస్సులను మెండుగా ప్రతి ఒక్కరి పై ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోరంపూడి అనితా రాణి, పాస్టర్ ఏసోపు, ఎంపీటీసీలు జానీ,కోటేశ్వరరావు,యువజన విభాగ నాయకులు రాజ్ కుమార్, భాష, పోతురాజు, బుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏపీసీఆర్పీఎఫ్ మహిళా విభాగం అధ్యక్షురాలు హేమలతకు ఉత్తమ అవార్డు

**మంగళగిరి మేజర్ న్యూస్ :** విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం అండ్ పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన జాతీయ వినియోగదారుల దినోత్సవం- 2025 కార్యక్రమంలో మంగళగిరికి చెందిన ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మహిళా విభాగం అధ్యక్షురాలు ఎస్ హేమలత ఉత్తమ అవార్డు అందుకున్నారు. రాష్ట్రంలో వివిధ శాఖలలో, విభాగాలలో వినియోగదారులకు అవగాహన కల్పిస్తూ ఉత్తమ సేవలు అందించినందుకు గాను అవార్డులు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మహిళ విభాగం అధ్యక్షురాలుగా వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించినందుకు గాను హేమలతకు ఉత్తమ అవార్డు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై కార్పొరేషన్ లిమిటెడ్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ ఢిల్లీ రావు చేతుల మీదుగా హేమలత అవార్డు అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న హేమలతకు ఆర్ టెక్నాలజీస్ చైర్మన్ షేక్ రిజ్వాన్, టీడీపీ నాయకులు బెజ్జం రామకృష్ణారావు, ఫోరం ప్రతినిధులు వినయ్ రెడ్డి, షేక్ కరీమ్ తదితరులు అభినందనలు తెలిపారు.



# దాసరి వినోద్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన షేక్ ఫారుక్




**మాచర్ల మేజర్ న్యూస్ :** మాచర్ల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు దాసరి వినోద్ కుమార్‌కు ఆయన జన్మదినం సందర్భంగా జనసేన పార్టీ సీనియర్ నాయకులు షేక్ ఫారుక్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా షేక్ ఫారుక్ మాట్లాడుతూ, మాచర్ల నియోజకవర్గంలో జనసేన పార్టీని బలోపేతం చేయడంలో దాసరి వినోద్ కుమార్ క్రియాశీలకంగా పనిచేస్తూ, పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఆయన సేవలు పార్టీకి ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని కొనియాడారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకుని పార్టీకి, నియోజకవర్గ ప్రజలకు మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# సుచరితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆళ్ల



**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** మాజీ హోంశాఖ మంత్రి మేకతోటి సుచరిత జన్మదిన వేడుకలు గురువారం గుంటూరు నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఆళ్ల రవి దేవరాజు పుష్పగుచ్ఛం అందించి సుచరితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తొలుత రవి దేవరాజు ఏటుకూరు నుంచి ర్యాలీగా బయలుదేరి సుచరిత కార్యాలయం వద్దకు వెళ్లారు. 100కు పైగా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అలాగే క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏసుక్రీస్తు పుట్టిన రోజున మీరు కూడా పుట్టినరోజు చేసుకోవడం శుభ పరిణామం అని ఆమెకు తెలిపారు. అభిమానుల సమక్షంలో సుచరిత కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ప్రత్తిపాడు, తాడికొండ నియోజక వర్గాలతో పాటు గుంటూరు నగరం, ఫిరంగిపురం ప్రాంతాలకు చెందిన సుచరిత, దయాసాగర్ అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

# తేదేపా పల్నాడు జిల్లా అధికార ప్రతినిధిగా బుజ్జి నియామకం : పంగులూరు అంజయ్య



**మాచర్ల, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధికార ప్రతినిధిగా కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామానికి చెందిన ఓగురి వెంకటేశ్వర్లు (బుజ్జి) ని నియమించారు. ఆయనకి పుంగలూరి అంజయ్య శుభాకాంక్షలు తెలిపారు. మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆల్ కబీర్ ఈలుస్ కిచెన్ ప్రారంభం




**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** స్థానిక అరండల్ పేట 4వ లైను పార్క్ ఎదురు ఆల్ కబీర్ ఈలుస్ కిచెన్ ను ఆదివారం తూర్పు ఎమ్మెల్యే షేక్ నసీర్ అహ్మద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ ఆల్ కబీర్ ఈలుస్ కిచెన్ రానున్న రోజుల్లో మంచి అభివృద్ధి చెందాలని నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించి ప్రజల మన్నలను పొందాలని ఆకాంక్షించారు. నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ ఆల్ కబీర్ ఈలుస్ కిచెన్ రెస్టారెంట్ సేవలను విస్తరించడం అభినందనీయమన్నారు. హోటల్ నిర్వాహకులు మాట్లాడుతూ మా హోటల్ నందు స్టార్టర్, వెజ్ అండ్ నాన్ వెజ్ బిర్యానీ, పలు రకాల ఆహార పదార్థాలు లభించునని నగర ప్రజలు కుటుంబ సమేతంగా మా హోటల్ కి విచ్చేసి మేము అందించే స్పెషల్ బిర్యానీస్ ను స్వీకరించవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సజీల, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దరువూరికి నాగేశ్వరరావు కు సన్మానం



**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యవర్గంలో దరువూరి పౌండేషన్ వ్యవస్థాపకులు,దరువూరి నాగేశ్వరరావు జిల్లా ఉపాధ్యక్షులు గా నియమించిన సందర్భంగా ఆర్య వైశ్య తెలుగుదేశం పార్టీ నాయకులు కలసి చిరు సత్కారం గావించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఆర్య వైశ్యులు ఎవరు పోన్ చేసినా ,స్వయంగా వెళ్ళినా ప్రతి అంశంలో వెను వెంటనే స్పందించేవారు అని అన్నారు.దరువూరి నాగేశ్వరరావు భవిష్యత్తు లో ఇంకా ఎన్నో ఉన్నత పదవులు పొందాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల కాశీ మల్లేశ్వరరావు,పోతుగంటి రామకోటేశ్వరరావు,నోముల వెంకట రమణ,దివ్వెల శ్రీనివాసరావు, కొల్లిపర నరసింహారావు, కాకరపర్తి సుబ్రమణ్యం మరియు గ్రందే మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్... ప్రేమ, శాంతి, ఐక్యతకు ప్రతీక :“రాక్“ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు శిఖా శాంసన్




**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** క్రిస్మస్ పండుగ ప్రేమ, శాంతి, ఐక్యతకు ప్రతీక అని లోక రక్షకుడైన ఏసుక్రీస్తు జన్మించిన పవిత్ర దినమని రాక్ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు శిఖా శాంసన్ అన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా పట్టణంలోని నిరాశ్రయులకు, దివ్యాంగులకు గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు . లోకానికి శాంతిని, ప్రేమను, కరుణను పంచడమే క్రీస్తు బోధనలు సారాంశమని ఆయన గుర్తు చేశారు. అన్ని మతాల పండుగలను సమానంగా గౌరవిస్తూ ఐక్యత ముందుకు సాగాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాక్ సేవా సంస్థ కార్యకర్తలు సాల్మన్, రమేష్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటపాలెం తరలివెళ్లిన దుగ్గిరాల మండల బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు

**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** వెంకటపాలెంలో జరుగునున్న అటల్ బిహారీ వాజ్ పాయ్ విగ్రహావిష్కరణకు దుగ్గిరాల మండల బిజెపి పార్టీ నాయకులు తరలి వెళ్లారు. గ్రామానికి చెందిన బిజెపి మాజీ మండల అధ్యక్షులు చుండూరు ఉమామహేశ్వరరావు, కే జోగేంద్ర ప్రసాద్, ఏ వెంకట్రావు తో పాటు పలువురు కార్యకర్తలు. నాయకులు విగ్రహావిష్కరణకు తరలి వెళ్లారు.



## తెదేపా పల్నాడు జిల్లా అధికార ప్రతినిధిగా ఒగురి వెంకటేశ్వర్లు (బుజ్జి) నియామకం



**కారంపూడి మేజర్ న్యూస్ :** తెదేపా పల్నాడు జిల్లా అధికార ప్రతినిధిగా ఓగురి వెంకటేశ్వర్లు (బుజ్జి) తెలుగుదేశం పార్టీ మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాలు మేరకు బుధవారం నియమించారు. మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం, ఒప్పిచర్ల గ్రామానికి చెందిన ఓగురి వెంకటేశ్వర్లు (బుజ్జి) కి పదవి దక్కింది. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి గెలుపుకు తమ పాత్ర కూడా ఉన్నట్లు గమనించి ఈ అవకాశాన్ని తమకు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లా తెదేపా అధికార ప్రతినిధిగా ప్రకటించడం ఎంతో సంతోషకరమైన విషయం అన్నారు. తమపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించినందుకు కర్తవ్యంతో పనిచేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. నరసరావుపేట పార్లమెంట్ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కొండపల్లి అమరలింగయ్య, కొండపల్లి, చిన్న అప్పారావు, పావులూరి కోటేశ్వరరావు, వంకాయలపాటి బ్రహ్మయ్య, ఓగూరు నరేంద్ర, ఓగురి రామారావు, యల్లాటి శీను, ఓగూరి రామకృష్ణ, నెల్లూరి. సుబ్బయ్య పల్నాడు జిల్లా అధికార ప్రతినిధిగా ఎంపికైన ఓగురి వెంకటేశ్వర్లు ( బుజ్జి ) కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రేమ, కరుణ, దీనత్వం సమ సమాజానికి పునాది రాళ్లు



**మంగళగిరి మేజర్ న్యూస్ :** క్రీస్తు సందేశాల్లో ప్రేమ, వినయం, దీనత్వం ప్రధానమైనవని మంగళగిరి ఇందిరానగర్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి డాక్టర్ పీ.అనూష అన్నారు. పట్టణం లోని శాంతిదూత మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సైమన్ మెమోరియల్ ప్రేయర్ హాల్ ప్రాంగణంలో గురువారం ఉదయం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడేరు...సమ సమాజానికి ఆధ్యాత్మిక వాతావరణం ఎంతో దోహద పడుతుందని డాక్టర్ అనూష అన్నారు. సెల్ ఫోన్స్, సోషల్ మీడియా కాలుష్యం నడుమ నేటి యువత ఆధ్యాత్మికత వైపు అడుగులు వేయలేక పోతుందని ఆమె అన్నారు. క్రిస్మస్ వంటి పండుగలు సమాజంలో మార్పు తేవడానికి ఉపయోగ పడాలని డాక్టర్ అనూష ఆకాంక్షించారు. మరో ముఖ్య అతిథి గా పాల్గొన్న ప్రముఖ వైద్యులు డాక్టర్ గోలి రామమోహనరావు మాట్లాడుతూ.. ధ్యానం, ప్రార్ధన మనిషి అధ్యాత్మికత మాత్రమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ వేడుకల్లో క్రిస్మస్ సందేశాన్ని కే.నోవా సైమన్ అందించారు. వేదిక పై పేదలకు ఉత్తమ సేవలు అందిస్తున్న డాక్టర్ అనూష ను, డాక్టర్ గోలి, మినిస్ట్రీస్ ప్రతినిధి కే. కవిత సత్కరించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండరు ను ఆవిష్కరించారు. ఇంకా డాక్టర్ నిఖిల్ జాషువా తదితరులు పాల్గొన్నారు.

## తోటి వారికి సాయం అందించటమే మానవత్వం

### జనసేన పార్టీ నియోజక వర్గ నాయకులు తిరుమల శెట్టి కొండలరావు

**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** సమాజంలో తోటి వారికి సహాయం అందించటమే మానవత్వమని జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు తిరుమల శెట్టి కొండలరావు అన్నారు. మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం చింతలపూడి గ్రామంలో గురువారం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో తిరుమల శెట్టి కొండలరావు అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఏసు క్రీస్తు శాంతి, కరుణ మార్గాలను ఈ సమాజానికి చూపారని అన్నారు. ఆయన జన్మించిన ఈ రోజును ప్రపంచమంతా క్రిస్మస్ పండుగ జరుపుకుంటుందని అన్నారు. క్రిస్మస్ అంటే సంతోషం అని చెప్పారు. ఈ రోజుల్లో మానవ సంబంధాలు క్రమంగా తగ్గిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మొదట మన ఇంటి సభ్యులు అందరూ కలిసిమెలిసి ప్రేమగా ఉండాలని సూచించారు. ఆ తర్వాత పొరుగు వారితో కూడా కలిసిమెలిసి ఉండాలని తెలిపారు. వెలివెల కృష్ణారావు మాస్టారు అందించిన నూతన వస్త్రాలను పేద మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి దుగ్గిరాల మండలం అధ్యక్షురాలు కేశంనేని అనిత, రంగిశెట్టి ఫౌండేషన్ అధినేత రంగిశెట్టి రమేష్, చెన్నం శెట్టి నాగరాజు, చందు సూర్య, పాస్టర్ ప్రకాష్, భవాని, తదితరులు పాల్గొన్నారు.




## దాచేపల్లి లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**దాచేపల్లి మేజర్ న్యూస్ :** క్రీస్తు పుట్టిన రోజు పండుగ క్రిస్మస్ పర్వదినాన్ని పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు.క్రీస్తు పుట్టుకకు గుర్తు గా అన్ని చర్చిలలో తెల్లవారుజామున ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీస్తు పుట్టుక కు సంబంధించిన పాటలు పాడి ఆయన ను స్తుతించారు. అధేవిదంగా అన్ని చర్చిలలో దైవజనులు క్రిస్మస్ సందేశాన్ని అందించారు. అనంతరం మధ్యాహ్నం ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి క్రీస్తు పుట్టుక ఘనంగా లోకానికి చాటారు.ఈ సందర్భంగా పలు చర్చిలలో క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు.క్రిస్మస్ సందర్భంగా చర్చిలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు.చర్చిలలో ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ క్రైస్తవ సోదరులు సంతోషం గా పండుగ జరుపుకున్నారు.క్రైస్తవులకు పెద్ద పండుగ కావటం వలన ప్రతి కుటుంబం ఉన్నదాంట్లో ఖర్చు పెడతారు.దాచేపల్లి పట్టణంలోని ఆంధ్ర లూథరన్ చర్చి, ఫాతిమా మాతా చర్చి, తెలుగు బాప్టిస్ట్ చర్చి,కేసానుపల్లి లోని లూథరన్ చర్చి, ఇరికేపల్లి తెలుగు బాప్టిస్ట్ చర్చి లలో క్రిస్మస్ వేడుకలను వైభవంగా నిర్వహించారు.

# తీవ్రమైన తలనొప్పి, మైగ్రేన్ సమస్య నస్య కర్మతో పరిష్కారం : డాక్టర్ ఆర్ శ్రీనివాస్



**రాజుపాలెం మేజర్ న్యూస్:** తీవ్రమైన తలనొప్పి, మైగ్రేన్ సమస్య ఉన్నవారు, తరచూ తుమ్ములు, జలుబుతో బాధపడేవారు ?నిద్రలేమి లేదా మానసిక ఒత్తిడి ఎక్కువగా ఉన్నవారు వాళ్ళు కోసంఆయుర్వేదంలో అణు తైలం ఎలా వాడాలి , డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి సలహాలు తెలియజేశారు. ఆయుర్వేదంలో అణు తైలం అనేది చాలా శక్తివంతమైన మరియు ప్రాచుర్యం పొందిన నస్య ఔషధం. ఇది ప్రధానంగా 'ఊర్ధ్వ జత్రుగత' వ్యాధులకు (గొంతు పైన ఉండే భాగాలు - తల, కళ్ళు, ముక్కు, చెవులు) చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు.ముక్కు సమస్యలు దీర్ఘకాలిక జలుబు రైనిటిస్,ముక్కు దిబ్బడ తగ్గడానికి సహాయపడుతుంది. -నాడీ వ్యవస్థ: మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది, ఏకాగ్రతను పెంచుతుంది.

జ్ఞానేంద్రియాలు :
కంటి చూపును మెరుగుపరచడంలో, వినికిడి లోపాలను నివారించడంలో తోడ్పడుతుంది.

-జుట్టు సంరక్షణ: అకాల నెరపు మరియు జుట్టు రాలడాన్ని అరికడుతుంది.

-నొప్పులు : పార్శ్వనొప్పి తలనొప్పి, మెడ నొప్పులు తగ్గడానికి ఉపయోగపడుతుంది.

2.-- ఎలా వాడాలి-

అణు తైలాన్ని ముక్కు రంధ్రాలలో వేసే పద్ధతిని 'నస్య కర్మ' అంటారు:

-సమయం: ఉదయం నిద్రలేవగానే లేదా స్నానానికి ముందు వాడటం ఉత్తమం.

-పద్ధతి: వెల్లకిలా పడుకుని, తల కొంచెం వెనక్కి వాల్చాలి.

- మోతాదు : ప్రతి ముక్కు రంధ్రంలో 2 నుండి 3 చుక్కలు వేయాలి.

- తర్వాత : చుక్కలు వేసిన తర్వాత గట్టిగా పీల్చాలి. ఆ నూనె గొంతులోకి వస్తుంది, దానిని బయటకి ఉమ్మివేయాలి (మింగకూడదు). అనంతరం గోరువెచ్చని నీటితో పుక్కిలించాలి. అణు తైలాన్ని ముక్కులో వేసుకున్నప్పుడు అది గొంతులోకి వస్తే, ఆ కఫాన్ని ఖచ్చితంగా బయటకి ఉమ్మివేయాలి. లోపలికి మింగితే కడుపులో అసౌకర్యంగా అనిపించవచ్చు

ముఖ్యమైన జాగ్రత్తలు డాక్టర్ ఆర్ శ్రీనివాస్ సలహాలు

-అణు తైలం వాడేటప్పుడు ఈ క్రింది విషయాలు గుర్తుంచుకోవాలి:

-జ్వరం: జ్వరం ఉన్నప్పుడు, అజీర్తిగా ఉన్నప్పుడు లేదా వర్షంలో తడిసిన వెంటనే దీనిని వాడకూడదు.

-వయస్సు: సాధారణంగా 7 ఏళ్ల లోపు పిల్లలకు మరియు చాలా వృద్ధులకు డాక్టర్ సలహా లేకుండా వేయకూడదు.

- చికాకు : నూనె వేసినప్పుడు కొద్దిగా మంటగా లేదా తుమ్ములు రావచ్చు, అది సాధారణమే. కానీ తీవ్రమైన ఇబ్బంది ఉంటే వెంటనే ఆపివేయాలి.

- గర్భవతులు : గర్భిణీ స్త్రీలు దగ్గర్లోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యుని సంప్రదించిన తర్వాతే వాడాలి.

# మదర్సా అరబిక్ పాఠశాల కు బియ్యం వితరణ

-జంగా సురేష్ ఆధ్వర్యంలో 6 నెలలకు సరిపడా బియ్యం అందజేత.

-కార్యక్రమం లో పాల్గొన్న టిటిడి సభ్యులు జంగా.



**దాచేపల్లి, మేజర్ న్యూస్:** పల్నాడు జిల్లా దాచేపల్లి పట్టణం లో ఉన్న మదర్సా అరబిక్ బాలికల పాఠశాల కు దాచేపల్లి మండలం గామలపాడు సర్పంచ్, టిటిడి పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి తనయులు జంగా సురేష్ ఆధ్వర్యంలో 6 నెలలకు సరిపడా బియ్యాన్ని గురువారం జరిగిన కార్యక్రమంలో జంగా కృష్ణమూర్తి చేతుల మీదుగా పాఠశాల నిర్వాహకులకు సుమారు 6 క్వింటాళ్ల బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ ముస్లింలు బాలికలకు అరబ్బీ లో ఉచితం గా విద్య అందించడం అభినందనీయమన్నారు.ఇలాంటి మదర్సా లను ప్రోత్సాహించాలని జంగా కోరారు.ఈ కార్యక్రమం లో దాచేపల్లి నగర పంచాయతీ కౌన్సిలర్ షేక్ షరీఫ్, మాజీ సర్పంచ్ మునగా నిమ్మయ్య, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బొమ్మిరెడ్డి నారాయణ, టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు షేక్ అహ్మద్,అంజుమన్ కమిటీ సభ్యులు మౌలానా ముస్తాఫా, ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన జంగా



**దాచేపల్లి,మేజర్ న్యూస్:** పీపుల్స్ వార్ పార్టీ మాజీ కార్యకర్త ప్రజాసంఘాల నాయకులు కోలా త్యాగిరెడ్డి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్సీ, టిటిడి పాలకమండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి గురువారం పరామర్శించారు.ఇటీవల అనారోగ్యం తో మరణించిన త్యాగిరెడ్డి పెద కర్మ సందర్భంగా దాచేపల్లి పట్టణంలోని నారాయణపురం లో గల త్యాగిరెడ్డి గృహానికి విచ్చేసిన జంగా కృష్ణమూర్తి మొదట ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం త్యాగిరెడ్డి సోదరుడు కోలా నవజ్యోత్ తో కొద్దిసేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా త్యాగిరెడ్డి కుమారులు, కుమార్తెలను పరామర్శించారు.ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ షేక్ షరీఫ్, సుబ్బారెడ్డి ,మందా శంకర్ తదితరులున్నారు.

# కిస్మస్ శుభాకాంక్షలు, కరుణ చూపడమే క్రీస్తు సందేశం

## టీడీపీ సీనియర్ నేత పులిబండ్ల సాంబశివరావు , జెట్టి కోటేశ్వరరావు



**రాజుపాలెం మేజర్ న్యూస్ :** సర్వ మానవ సమానత్వం, సౌభ్రాతృత్వం, సహనం, శాంతి, ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ వంటి క్రీస్తు బోధనలు సకల మానవాళికి అనుసరణీయమని టీడీపీ సీనియర్ నేత పులిబండ్ల సాంబశివరావు , జెట్టి కోటేశ్వరరావు వ్యాఖ్యానించారు. శాంతి, సంతోషం, త్యాగం, ప్రేమ, కరుణకు తార్కాణంగా సాగిన క్రీస్తు జీవన గమనం నేటికీ అందరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. సాటి మనుషుల పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, ఆకాశమంతటి సహనం, అవధుల్లేని త్యాగం, శాంతియుత జీవనం వంటివి మానవాళికి క్రీస్తు ఇచ్చిన మహోన్నత సందేశాలని తెలిపారు. క్రీస్తు బోధనలు ఎప్పటికీ మనుషులందరినీ మంచి మార్గంలో నడిపిస్తాయన్నారు. క్రీస్తు సందేశాన్ని అర్థం చేసుకుని అంతా ఐకమత్యంతో మెలుగుతూ.. ఎదుటివారిని క్షమించే గుణాన్ని అలవరుచుకోవాలని పులిబండ్ల సాంబశివరావు, జెట్టి కోటేశ్వరరావు కోరారు.క్రిస్మస్ పర్వదినం సందర్భంగా రాజుపాలెం మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# మాదకతవ్యాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత




**పెదకాకాని మేజర్ న్యూస్ :** మాదకద్రవ్యాల వాడకంతో జీవితాలు నాశనం అవుతున్నాయని ప్రతి ఒక్కరు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని పెదకాకాని ఎస్సై రామకృష్ణ పిలుపునిచ్చారు గుంటూరు జిల్లా ఎస్పీ వకూల్ జిందల్ ఆదేశాల మేరకు జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా అమలు చేస్తున్న సంకల్పం మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం కార్యక్రమంలో భాగంగా గురువారం పెదకాకాని సిఐ నారాయణ స్వామి ఉత్తర్వులు ప్రకారం ఎస్ఐ రామ కృష్ణ నంబూరు సెంటర్ నందు మాదక దవ్యాల కు వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగినది .ఎస్ఐ ర్యాలీలో పాల్గొన్న అందరిత తో మాదక దవ్యాలు వ్యతిరేకంగా ప్రతిజ్ఞలి చేయించడం జరిగినది.

# క్రీస్తు జీవితం గొప్ప పాఠంప్రతి ఒక్కరు సేవాభావాన్ని అలవరుచుకోవా - గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్:** ప్రభువైన క్రీస్తు జీవితం మానవజాతికి గొప్ప మార్గమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అసెంబ్లీ మైనారిటీస్ అన్నారు. గురువారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా వసంతరాయపురంలో ఏర్పాటు చేసిన వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ క్రీస్తు మానవజాతికి గొప్ప సందేశాన్ని అందించారని, తాను నిస్వార్థమైన సేవా మార్గంలో పయనించారని చెప్పారు. సమానత్వం, ప్రేమ, కరుణ వంటి సద్గుణాలు మానవజాతికి అందించారన్నారు. శత్రువులను సైతం ప్రేమతో చూడాలని క్రీస్తు ఆచరించాలని పేర్కొన్నారు. యేసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి దిక్సూచి అని కొనియాడారు. , నేటి సమాజంలో ఆ విలువలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. నిరుపేదలకు అండగా ఉంటూ, సమాజ సేవలో తమ వంతు పాత్ర పోషించాలన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

# జెట్టిపాలెం గ్రామంలో ఉత్సాహంగా మధుబాబు పుట్టినరోజు వేడుకలు



**రెంటచింతల మేజర్ న్యూస్:** రెంటచింతల మండలం పరిధిలోని జెట్టిపాలెం గ్రామంలో చిరుమామిళ్ల మధుబాబు జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటు చేసి ఆనందోత్సాహాల మధ్య వేడుకలు జరిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉన్న ప్రభు రాజు పాల్గొని మధుబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు చిరుమామిళ్ల మధుబాబు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.

# రాష్ట్రంలో రహదారులను సంక్రాంతి నాటికి గుంతల రహితంగా తీర్చిదిద్దాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశం



- గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఉమ్మడి కృష్ణా, పశ్చిమ & తూర్పు గోదావరి జిల్లాల ఆర్&బి శాఖ ఉన్నత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేసిన ఆర్ & బి శాఖ మంత్రి బి.సి. జనార్ధన రెడ్డి

- ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన అధికారులందరికీ క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపిన మంత్రి- మూడు జిల్లాలలోని రహదారుల ప్రస్తుత పరిస్థితి & జరుగుతున్న పనుల స్థితిగతులపై ఆరా తీసిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.

- మూడు జిల్లాలలో ఉన్న మొత్తం 10,880 కి.మీ పొడవైన ఆర్&బి రహదారులను (రాష్ట్ర రహదారులు 3,312 కి.మీ & జిల్లా ప్రధాన రహదారులు 7,575 కి.మీ) పూర్తిగా గుంతలు లేని విధంగా తీర్చిదిద్దాలని మంత్రి ఆదేశం.

- ఎక్కడైనా గుంతలు ఏర్పడితే, వాటిని తప్పనిసరిగా 10 జనవరి 2026 లోపు పూర్తి చేయాలి.- మూడు జిల్లాలలోని అన్ని ఆర్&బి రహదారులను సంక్రాంతి నాటికి గుంతల రహితంగా తీర్చిదిద్దాలని అధికారులకు మంత్రి దిశానిర్దేశం

- గతంలో కూటమి ప్రభుత్వం.. రాష్ట్రంలో అధికారం చేపట్టే నేటికి అధ్వాన్నంగా ఉన్న రహదారులను ఛాలెంజ్ గా తీసుకుని తీర్చిదిద్దిన ఆర్ & బి శాఖ

- గత ఏడాది సంక్రాంతికి పొరుగు రాష్ట్రాల నుంచి ఆంధ్రప్రదేశ్ వచ్చిన ఇతర రాష్ట్రాల ప్రజలు, స్థానికులు రాష్ట్రంలో రహదారులు మెరుగుపడటంపై సంతోషం వ్యక్తం చేసిన పరిస్థితి

- రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో రహదారులు మెరుగుపడిన విషయంలో క్షేత్రస్థాయి ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరిగిన మాట వాస్తవం

- గతంలో సీఎం చంద్రబాబు సైతం రాష్ట్రంలో రహదారుల పనుల పురోగతిపై తన సంతృప్తిని పలు సందర్భాల్లో వ్యక్తం చేశారు

- ఈ క్రమంలో నేడు అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ.. రాష్ట్రంలో రహదారుల మరమ్మత్తు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులకు మంత్రి ఆదేశం

- సంక్రాంతి తర్వాత రాష్ట్రంలో వెహికల్ మూమెంట్ కు ఇబ్బంది లేకుండా.. ప్రజల సంతృప్తి స్థాయిలను పెంచే విధంగా రోడ్లను అభివృద్ధి చేయాలి

- ముఖ్యంగా 3 జిల్లాల్లోని రాష్ట్ర రహదారులు, జిల్లా & ఇతర రహదారుల అభివృద్ధి అప్గ్రేడేషన్ పనులు, వార్షిక నిర్వహణకు మంజూరైన అన్ని పనులను జూన్ 2026 నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశం

- అన్ని గుంతల రోడ్ల మరమ్మతు పనులు 10 జనవరి 2026 లోపు పూర్తిచేయాలని మంత్రి సూచన

- అన్ని పనుల బిల్లులను జనవరి 2026 లోపు అప్‌లోడ్ చేయాలని, బిల్లుల తయారీ & అప్‌లోడ్ ప్రక్రియలో కాంట్రాక్టర్లకు సహకరించి, సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని సూచించిన మంత్రి.

- మొత్తం 1,775 కి.మీ రహదారులకు మంజూరైన పనులను జూన్ 2026 నాటికి పూర్తి చేస్తామని మంత్రికి తెలిపిన అధికారులు.

- రాష్ట్ర రహదారులు & రాష్ట్ర హైవేల పనుల టెండర్ల కాలపరిమితిని ఒక వారంగా నిర్ణయించాలని ఇంజినీర్

-ఇన్-చీఫ్ (ఆర్&బి) ప్రతిపాదించిన సూచనను మౌఖికంగా ఆమోదించినట్లు తెలిపిన మంత్రి.

- గుంతల రహిత రహదారుల పనులు & ఇతర పునరుద్ధరణ పనులకు సంబంధించిన అన్ని బిల్లులను విడుదల చేస్తామని హామీ ఇచ్చిన మంత్రి.

- జనవరి 10, 2026 లోపు ఏవైనా సమస్యలు ఎదురైతే తక్షణమే పరిష్కరించి, రహదారులను గుంతలు రహితంగా తీర్చిదిద్దాలని మంత్రి ఆదేశం

- రాష్ట్రంలో రహదారుల అభివృద్ధిపై ముఖ్యమంత్రి సూచన మేరకు ప్రజలకు మెరుగైన రహదారుల కల్పనకు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నామన్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి..

- ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు పాల్గొన్న ఏపీ ఆర్ డి సి ఎండి శ్రీనివాస్ రెడ్డి, ఆర్ & బి శాఖ ఈ ఎన్ సి వివేకానంద రెడ్డి, ఆర్ & బి శాఖ 3 జిల్లాల డిఈ, ఈఈ లు తదితర ఉన్నతాధికారులు

# రాజధాని నిర్మాణంలో మరో కీలక ఘట్టం.







**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :** హైకోర్టు నిర్మాణానికి రాఫ్ట్ ఫౌండేషన్ పనులు ప్రారంభించిన మంత్రి నారాయణప్రత్యేక పూజల తర్వాత నిర్మాణ సంస్థ ప్రతినిధులతో కలిసి పనులు ప్రారంభించిన మంత్రిదీం+ం7 అంతస్తుల్లో ఐకానిక్ భవనం గా హై కోర్టు నిర్మాణం......నారాయణ,మంత్రి కామెంట్స్....అమరావతి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయిమొత్తం 7 భవనాలను ఐకానిక్ భవనాలుగా నిర్మిస్తున్నాంనార్మన్ ఫోస్టర్స్ అండ్ పార్టనర్స్ ఇచ్చిన డిజైన్ తో ఈరోజు హై కోర్టు పనులు ప్రారంభించాంమొత్తం 21 లక్షల చ. అ విస్తీర్ణంలో 52 కోర్టు హాల్స్ తో హై కోర్టు నిర్మాణం జరుగుతుంది2,4,6 వ అంతస్తుల్లో కోర్టు హాళ్లు ఉంటాయి8వ అంతస్తుల్లో ప్రధాన న్యాయమూర్తి కోర్టు ఉంటుందిమొత్తం 45000 టన్నుల స్టీల్ ను భవనానికి వాడుతున్నాం2027 చివరికి హై కోర్టు నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాంగత ప్రభుత్వం చేసిన అవకతవకల వల్ల అమరావతి పనులు ఆలస్యం అయ్యాయి

# పేదలకు ఆపన్న హస్తం సీఎం సహాయనిధి

## – మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్



**మంగళగిరి మేజర్ న్యూస్ :** అనారోగ్యంతో బాధపడే వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ఒక ఆపన్న హస్తమని మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ పేర్కొన్నారు. గురువారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెదవడ్లపూడి కి చెందిన దాసరి కృష్ణకుమారికి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.6,75,300 ల విలువైన ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ మాట్లాడుతూ... పేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే కూటమిప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పేద ప్రజలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్యం పొం దవచ్చని, వారికైన ఖర్చును ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయడం జరుగుతుంద న్నారు. పేద ప్రజలకు ఎటువంటి సమ స్య వచ్చినా ప్రభుత్వం తక్షణమే స్పందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వై శివరామయ్య, మాదల రమేష్ బాబు, చింతల ఏడుకొండలు, సుధాకర్ బాబు, కంచర్ల బద్రి, షేక్ ఖాసిం, జవ్వాది రామారావు తదితరులు పాల్గొన్నారు.

# మండల గ్రామాల్లో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు





**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల గ్రామాల్లో గురువారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని క్రిస్టమస్ వేడుకలు ఘనంగా జరిగాయి. దేవుని కుమారుడైన ఏసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని దైవజనులు ప్రత్యేక ప్రార్థనలతో వేడుకలను నిర్వహించారు. ప్రార్థన మందిరాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి యేసు ప్రభువు పుట్టుక ప్రాముఖ్యతను వివరించారు. పెనుమూలి తుమ్మపూడి, రేవేంద్రపాడు, పెదకొండూరు, గొడవర్రు, మోరంపూడి, చుక్కపల్లి వారి పాలెం, శృంగారపురం మంచికలపూడి, తదితర గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బుధవారం రాత్రి ఏసుక్రీస్తు పుట్టినరోజును పురస్కరించుకుని క్రిస్టమస్ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామాల్లోని చర్చిల వద్ద రంగురంగుల బలుపులతో ప్రత్యేక అలంకరణ చేయగా క్రిస్మస్ పండుగ వాతావరణం వెల్లు విరిచింది. ఏసుక్రీస్తు పుట్టిన పవిత్రమైన రోజు ఆనందకరమైన రోజుగా భావిస్తూ ప్రతి ఒక్కరు తోటి వారి పట్ల స్నేహ పూరిత ప్రేమను కలిగి ఉండాలని, లోక రక్షకుడు కరుణామయుడు క్రీస్తు బోధనల ను ప్రతి ఒక్కరు ఆచరించాలని వివరించారు. ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉంటూ తోటి వారిని ప్రేమించాలనేది ఏసుక్రీస్తు బోధనల సారాంచమని, ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు బోధనలను ఆదర్శంగా తీసుకుని అనుసరించాలని కోరారు.

# ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి







**బనగానపల్లి మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు & భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సూచించారు. నేడు బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. ఎక్కువగా రెవెన్యూ సమస్యలు, ఫించన్లు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వంటి సమస్యలు ఆయన దృష్టికి రాగా ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా బనగానపల్లె పట్టణ పరిధిలోని భానుముక్కలకు చెందిన 16 వ వార్డులోని రాంభూపాల్ నగర్ లో మౌలిక సదుపాయాల కల్పన అంశాన్ని స్థానిక మహిళలు మంత్రి దృష్టికి తీసుకురావడం జరిగింది.. ముఖ్యంగా స్థానికంగా తమ కాలనీలో రహదారులు, డ్రైన్లు, వీధి దీపాలు, త్రాగునీటి వంటి సమస్యలు ఉన్నాయని మంత్రికి తెలపగా... తక్షణం తాగునీటి సమస్యను పరిష్కరించాలని మంత్రి అధికారులు ఆదేశించారు.. అదే క్రమంలో స్థానికంగా మౌలిక సదుపాయాలు కల్పన విషయంలో త్వరితగతిన ఆయా సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది. ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమంలో సమస్యలపై మంత్రి స్పందించిన తీరుతో బాధితుల నుంచి ఆనందం వ్యక్తం అవుతుంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు. జారీ చేసిన వారు : రాష్ట్ర రోడ్లు & భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రిత్వ శాఖ, అమరావతి.

## క్రిస్మస్ శాంతికి సద్భవనకు ప్రతీక : పొంగురు రమాదేవి

**బనగానపల్లి మేజర్ న్యూస్ :** క్రిస్మస్ అనేది విశ్వవ్యాప్తమైన పండుగ అని ఇది శాంతికి, సద్భావనకు ప్రతీక అని ఈ పర్వదినం ప్రజలందరి మనసుల్లో ప్రేమను, కరుణను పెంపొందించి. సమాజంలో ఐకమత్యంతో ముందుకు వెళ్లాలని. రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగురు నారాయణ సతీమణి రమాదేవి తెలిపారు... డివిజన్ కు విచ్చేసిన మంత్రి నారాయణ సతీమణి రమాదేవికి ఘనంగా స్వాగతం పలికారు ...అంతకముందు 13వ డివిజన్ యాలమవారి దిన్నెలోని పలు చర్చిలో కేక్ కట్ చేసి సంబరాలు చేస్తున్నారు, అనంతరం సంతపేటలోని సెయింట్ జోసెఫ్ క్యాథడ్రాల్ బిషప్ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.. క్రిస్మస్ సందర్భంగా నిర్వహించిన సంప్రం (తెరు మహోత్సవంలో)ఆమె పాల్గొన్నారు..అనంతరం ూ మేరీస్ సిస్టర్స్ హోమ్ ని సందర్శించారు..అనంతరం ఆర్చిరోడ్డులోని ఓపెన్ బైబిల్ రీడింగ్ రూమును ప్రారంభించారు..అనంతరండివిజన్ లోని మహిళా కార్యకర్తలు కుటుంబ సభ్యుల నివాసానికి వెళ్లి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు..ఈ క్రిస్మస్ ప్రజలందరూ ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు..మనం కుటుంబ సభ్యులతో, స్నేహితులతో గడిపే సమయం చాలా విలువైనది. ఈ అనుబంధాలను మనం మరింత బలపరుచుకోవాలి. అలాగే, గత సంవత్సరంలో జరిగిన మంచిని గుర్తుకు తెచ్చుకుంటూ, భవిష్యత్తుపై ఆశాభావంతో ముందుకు వెళ్లి. శాంతి, సంతోషాలతో నిండిన క్రిస్మస్ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలోకి కొత్త వెలుగును తీసుకురావాలని రమాదేవి ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో నగర మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి, ఇంచార్జ్ 51వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జ్ ప్రశాంత్, జనరల్ సెక్రెటరీ కుమార్ మంగళం, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజేష్, మహిళా మరియు టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తూర్పులోనూ సంక్రాంతి సంబరాలు నిర్వహించాలి

- సద్భావన్ మండప్ కు స్థలం కేటాయించండి
- కమిషనర్ ను కోరిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** గుంటూరు తూర్పు నియోజవర్గంలోనూ సంక్రాంతి సంబరాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులును గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ కోరారు. బుధవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ కమిషనర్ ను ప్రత్యేకంగా కలిసి మాట్లాడారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. వీటికి వెంటనే గ్రౌండింగ్ చేసేందుకు అనుమతులు మంజూరు చేయాలన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని పొన్నూరు రోడ్డులో సద్భావన్ మండప్ ఏర్పాటు 1.60 ఎకరాల స్థలాన్ని పరిశీలించామని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇక్కడ సద్భావన్ మండప్ నిర్మాణం పూర్తయితే కమ్యూనిటీ భవనం, లైబ్రరీ, ఇతర మౌలిక వసతుల కల్పనకు వీలు కలుగుతుందని తెలిపారు. దీంతోపాటు గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటికే ప్రారంభమైన అభివృద్ధి పనులు వేగవంతంగా, నాణ్యంగా పూర్తి చేసేందుకు చ్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం డ్రెయిన్లు, ఇతర అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యమిస్తోందని తెలిపారు. శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

